కొండగట్టు అంజన్నకు రూ.1.54 కోట్ల ఆదాయం

మల్యాల, ఏప్రిల్ 24 : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఆలయానికి వివిధ సేవల రూపంలో ఆలయానికి రూ.1.54 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. కేశఖండనం ద్వారా రూ.12,01,550, దీక్షావిరమణ ద్వారా రూ.36,60,600, ప్రత్యేక దర్శనం టికెట్ల విక్రయం ద్వారా రూ.16,52,300, లడ్డూ ప్రసాదాల విక్రయం ద్వారా రూ.74,12,825, పులిహోర ప్రసాదం ద్వారా రూ.14,86,120 వచ్చాయి. మొత్తంగా రూ.1,54,13,395 ఆదాయం వివిధ టికెట్ల విక్రయాల ద్వారా ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి, ఏప్రిల్ 24 : మెట్‌పల్లి పట్టణం లోని ఇంటి పన్ను చెల్లింపుదారులు ఈ నెలా ఖారులోపు ఆస్తి పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత సూచించారు. బుధవారం ఆమె స్థానిక విలే కరులతో మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో మెట్ పల్లి మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలిపేం దుకు పన్ను చెల్లింపుదారులు సహకరించా లని కోరారు. ప్రత్యేకంగా ఏప్రిల్ నెలాఖరు లోగా పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం రిబేట్ ఇస్తుందన్నారు.

పసుపు @ రూ.16,569

మెట్‌పల్లి, ఏప్రిల్ 24 : మెట్‌పల్లి వ్యవ సాయ మార్కెట్‌లో బుధవారం పసుపు ధరలు కొంత ఉపశమనం కలిగించాయి. పసుపు కాడి రకం క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.16,569, కనిష్ఠంగా రూ.9026, పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 15,001, కనిష్టంగా రూ.8,888, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.14,333, కనిష్ఠంగా రూ.12,333 ధర పలికింది. ఇప్ప టివరకు మార్కెట్‌లో 27,836 క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాల అందజేత

సారంగాపూర్, ఏప్రిల్ 24 : బీర్‌పూర్ మండల కేంద్రంలోని నాయకపు గూడెంలో ఇటీవల బద్ది లింగన్నకు చెందిన పూరిగుడిసె నిప్పంటుకుని కాలిపోగా బాధిత కుటుంబ సభ్యులను బుధవారం భగవాన్ శ్రీసత్య సాయి అభయ హస్తం సేవా సమితి సభ్యులు పరామర్శించారు. బాధిత కుటుం బానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఇక్కడ ఎంపీపీ రమేశ్, సత్యసాయి సేవాస మితి సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఇంటర్ ఫలితాల్లో బాలికల సత్తా

- జిల్లాలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 51.69 శాతం, సెకండ్ ఇయర్‌లో 64.29 శాతం ఉత్తీర్ణత

జగిత్యాల టౌన్/రాయికల్/జగిత్యాల రూరల్/సారంగాపూర్/పెగడపల్లి/మల్యాల/కొడిమ్యాల/మెట్‌పల్లి రూరల్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/ ధర్మపురి /వెల్గటూర్/కోరుట్ల రూరల్, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షా ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదల కాగా జిల్లాలో బాలికలు ముందు వరుసలో నిలిచారు. రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ఇంటర్ రెండో సంవత్సరంలో 21వ స్థానంలో, మొదటి సంవత్సరంలో 25వ స్థానంలో నిలిచినట్లు జిల్లా నోడల్ అధికారి నారాయణ తెలిపారు. ప్రథమ సంవత్సరం జనరల్ బాలుర విభాగంలో 2,433 మంది పరీక్షలకు హాజరు కాగా, 876 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో 36 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికల జనరల్ విభాగంలో 3,284 మంది విద్యార్థులకు, 2079 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 63.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా 5,717 మంది విద్యార్థులకు 2,955 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 51.69 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరం జనరల్ బాలుర విభాగంలో 2,365 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 1,210 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో 51.16 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికల జనరల్ విభాగంలో 3,376 మంది విద్యార్థులకు, 2,481 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 73.49 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తంగా 5,741 మంది విద్యార్థులకు 3,691 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 64.20 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి శ్రీనిత బైపీసీ

జగిత్యాల టౌన్: విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

మొదటి సంవత్సరంలో 440 మార్కులకు 438 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచారు. జగిత్యాలకు చెందిన బొడ్డుపల్లి అంజయ్య, సుధారాణి దంపతుల కూతురు శ్రీనిత జగిత్యాలలో పదో తరగతి పూర్తి చేసి హైదరాబాద్ వశిష్ట జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నది. స్టేట్ మొదటి ర్యాంక్ సాధించిన శ్రీనితను మానస స్కూల్ ప్రిన్సిపాల్ రజితారావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రావు, డైరెక్టర్ హరిచరణ్‌రావుతో పాటు వశిష్ట కళాశాల చైర్మన్ ప్రమీల, డీన్ నళిని, ప్రిన్సిపాల్ స్వాతి అభినందించారు.

తెలంగాణ మైనార్టీ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న బండి సాయిరాం రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించి విజయకేతనం ఎగరవేశాడు. బండి సాయిరాం ఎంపీసీలో 466 మార్కులు సాధించగా కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ విద్యార్థిని అభినందించారు.

పెగడపల్లి మండలంలోని కీచులాటపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల మధురిమ రోజాకు ఎంఈసీలో 941 మార్కులు రాగా, అత్యధిక మార్కులు సాధించడంపై మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 24 : ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జగిత్యాల శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సవత్సరం ఫలితాల్లో బైపీసీలో ముసిపట్ల శ్రీనిధి 991, ఎంపీసీలో హాసిని 991, సీఈసీలో పలాడి సుస్మిత 975, ఎంఈసీలో తరుణ్ 975 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో మహమ్మద్ అస్లమ్ 467, సీఈసీ విభాగంలో సాయికుమార్ 482, ఎంఈసీలో సీహెచ్ హర్షిని 483 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అభినందించారు. కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, డైరెక్టర్ నేరెళ్ల మల్లేశంగౌడ్, విద్యార్థులు ఉన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 24: ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షల ఫలితాల్లో జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగం లో 470 మార్కులకు పట్నం వర్నిత్ 467, శ్రీపతి సిద్ధార్థ 467, తన్నీరు కృష్ణ వేణి 467, రాజారపు లహరిక 467, అల్లె నిషిత 467, బోగ భార్గవి 467, ఇనుగుర్తి అంకిత్‌సాయి 466 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు నగునూరి హ ర్షిత 437, సలేహా తబసుమ్ 436 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో 500 మార్కులకు కుమ్మ రాజుల శివచరణ్ 490, అన్నం 489 మార్కులు సాధించారు. రెండో సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు అడ్డగట్ట అన్విత 990, యాస కీర్తిరెడ్డి 988, ముస్కాన్ మెహెక్ 988, సంకీల రవి 987, కడార్ల రమ్య 987, గుండి సమన్విత 987, అఖిల 987, కాసారపు గాయత్రి 986, చల్ల లావణ్య 986 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు కొమురవెల్లి సార్వాని 979 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో 1000 మార్కులకు మదీహ నజీర్ 976 మార్కులు సాధించారు. విద్యార్థులను అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

లాభదాయకమైన పంటలు సాగుచేయాలి

- సేంద్రియ సాగుకు ప్రాధాన్యమివ్వాలి
- కలెక్టర్ యాస్మిన్ బాషా
- అల్లీపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రారంభం

రాయికల్, ఏప్రిల్ 24 : రైతులు మార్కెట్లో లాభదాయకమైన పంటలను సాగు చేయాలని కలెక్టర్ యాస్మిన్ బాషా సూచించారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో బుధవారం అల్లీపూర్ రైతుమిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని కలెక్టర్ యాస్మిన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అల్లీపూర్ రైతుమిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ లిమిటెడ్ కంపెనీలో దాదాపు 350 మంది రైతులు ఉన్నారన్నారు. కంపెనీలో రూ.5లక్షల వరకు షేర్ క్యాపిటల్ కలెక్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కంపెనీ చుట్టుపక్కల ఆరు గ్రామాలను కవర్ చేస్తుందన్నారు. ముఖ్యమైన పంటలు వరి, మామిడి, పసుపు, కొన్ని రకాల వెజిటెబుల్స్ ఈఎఫ్‌పీసీలకి నాబార్డ్ దఫా దఫాలుగా రూ.43 లక్షలను మూడు నుంచి ఐదు సంవత్సరాల కాలంలో గ్రాంట్‌గా చెల్లిస్తుందన్నారు. వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు సభ్యులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో ప్రెసిడెంట్ శంకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, నాబార్డ్ అధికారి మనోహర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి వాణి, వ్యవసాయ శాస్త్రవేత్త రజినీదేవి, రైతులు పాల్గొన్నారు.

అల్లీపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

రైతులకు ఇబ్బందులు రావొద్దు

రాయికల్, ఏప్రిల్ 24 : రైతులకు ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో టోకెన్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. కేంద్రంలోని కొన్నికుప్పలు మ్యాచ్చర్ వచ్చినా ఎందుకు తూకం వేయడం లేదని ప్రశ్నించారు. రైతుల కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 426 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేయగా 258 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభించామన్నారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 31250.24 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు ఉన్నారు.

కేంద్రాల మార్పుపై సమావేశం

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 24 : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ, 262 పోలింగ్ స్టేషన్లు, 140 లొకేషన్ల వివరాలు, 16 పోలింగ్ స్టేషన్ల లొకేషన్ల మార్పుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు అసౌకర్యం కలిగిన కొన్ని పోలింగ్ స్టేషన్ల లొకేషన్లను లోక్‌సభ 2024, సాధారణ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల సౌకర్యార్థం మార్పు చేసినట్లు తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ చిట్యాల కిషన్, ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

షాప్‌లో అగ్ని ప్రమాదం

వెల్గటూర్, ఏప్రిల్ 24 : మండల కేంద్రంలోని సాన్వి ఎలక్ట్రానిక్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ షాపులో ప్రమాద వశాత్తూ నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఆరు కూలర్లు, నాలుగు టేబుల్ ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు కాలిపోయాయి. వాటి విలువ రూ.50 వేలు ఉంటుందని షాప్ నిర్వాహకుడు భాస్కర్ తెలిపారు.

పాముకాటుతో మహిళ మృతి

మల్లాపూర్, ఏప్రిల్ 24: మండలంలోని నడికుడ గ్రామంలో భూక్యా సునీత (33) పాముకాటుకు గురై మరణించినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని ఓబులాపూర్ ఎస్టీ తండా గ్రామానికి చెందిన సునీత కొంతకాలంగా మండలంలోని నడికుడ గ్రామంలోని సోదరి వద్ద కొంత కాలంగా ఉంటోంది. ఈ క్రమంలో ఇంట్లో కింద నిద్రిస్తున్న సమయంలో సునీత చేతి భాగంలో బుధవారం వేకువజామున పాము కరిచింది. గమనించిన బంధువులు దవాఖానకు తరలిస్తుండగా మరణించినట్లు పేర్కొన్నారు. సునీతకు ముగ్గురు పిల్లలున్నారు. సునీత అత్తమ్మ కరుణబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఓటర్ స్లిప్పులను పకడ్బందీగా పంపిణీ చేయాలి

మల్లాపూర్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లోని బీఎల్వోలు ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పకడ్బందీగా పంపీణీ చేయాలని తహసీల్దార్ వీర్‌సింగ్ ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి నుంచి మే 8వ తేదీ వరకు గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఓటర్లకు ఓటర్ కార్డు పత్రాలను అందజేయాలన్నారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్ శ్రావణి, బీఎల్వోలున్నారు.

మేడే రోజు బంద్ పాటించాలి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 24 : కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మే డే రోజున అన్ని వర్గాల వ్యాపారులు బంద్ పాటించేలా చూడాలని ఏఐటీయూసీ నాయకులు వెన్న సురేష్, కిరణ్‌కుమార్, కోరుకంటి శ్రీనివాస్, ఎండీ అదిఖ్ కార్మిక శాఖ సహాయ కమిషనర్ సురేందర్‌కు వినతి పత్రం అందించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కోనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు

మల్లాపూర్, ఏప్రిల్ 24: ప్రభుత్వం గ్రామాల్లో సెర్ప్, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ రాంబాబు సూచించారు. బుధవారం మండలంలోని ముత్యంపేటలోని ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు కేంద్రాలను నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ వీర్‌సింగ్, సిబ్బంది ఉన్నారు.

మల్లాపూర్ : ముత్యంపేట కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24 : రైతులకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ రాంబాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గోదూర్, ఇబ్రహీంపట్నం, అమ్మపేట గ్రామాల్లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్, సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ ఉమాపతి, మండల వ్యవసాయాధికారి దీపిక, సీనియర్ ఇన్‌స్పెక్టర్ నిజామొద్దీన్, ఏఈవో నరేశ్, సహకార సంఘం సీఈవో సతీశ్, ఆయా సంఘాల నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 24 : జగిత్యాల రూరల్, అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సెర్ప్ డీపీఎంలు మల్లేశం, విజయ భారతి, సివిల్ సప్లై అధికారి వరప్రసాద్ పరిశీలించి తెలుసుకున్నారు. తాటిపల్లి, మోరపెల్లి, అంబారిపేట కేంద్రాలను సందర్శించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. ఇక్కడ ఏపీఎం గంగాధర్, ఏఈవో శ్రీనివాస్, సీసీలు, సిబ్బంది ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ తిరుపతి

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 24 : పట్టణంలోని వివిధ వార్డుల్లోని పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి బుధవారం పరిశీలించారు. ఆయా వార్డుల్లో మురుగు కాలువలను పరిశీలించి చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి డంపింగ్ యార్డుకు తరలించాలని సిబ్బందికి సూచించారు. మొక్కలు ఎండిపోకుండా రోజువారీగా నీటినందించాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతు, ఎద్దు నాగలి విగ్రహాల ఆవిష్కరణ

రైతు, ఎద్దు నాగలి విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న రెడ్డీస్ సంఘం సభ్యులు

కథలాపూర్, ఏప్రిల్ 24 : మండలంలోని బొమ్మెన గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు, ఎద్దు నాగలి విగ్రహాలను బుధవారం సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. సభ్యు లు సంఘం భవనం నుంచి విగ్రహాలకు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ రెడ్డి సంఘం ప్రతినిధులు, సభ్యులు, రైతులు ఉన్నారు.

కార్యకర్తలే బీఆర్ఎస్ బలం

- ధర్మపురి నియోజకవర్గ ఎంపీ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్ సింగ్
- ముఖ్య కార్యకర్తల సమావేశం

గొల్లపల్లిలో మాట్లాడుతున్న రఘువీర్ సింగ్

గొల్లపల్లి, ఏప్రిల్ 24 : లక్షలాది కార్యకర్తల బలం ఉన్న బీఆర్ఎస్‌కు ఏ పార్టీ సరిపోదని ధర్మపురి నియోజకవర్గ లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్ సింగ్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలో లోక్‌సభ ఎన్నికల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమం నుంచి పుట్టిన పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతి, గౌరవం బీఆర్ఎస్ సొంతమన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో గద్దెనెక్కిందని, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గాన్ని మాజీ మంత్రి ఈశ్వరన్న సొంత ఇంటిలా చూసుకున్నాడన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడ్డాడని గుర్తు చేశారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకునన్న ఈశ్వరన్న రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఎంపీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా కారు గుర్తుకు ఓటు వేసి ఈశ్వరన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలందర్, ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్యం, పాక్స్ అధ్యక్షుడు వెంకట మాధవరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, మండల కోఆర్డినేటర్ గంగాధర్, ప్రధాన కార్యదర్శులు బాబు, తిరుపతి, సర్పంచులు పాల్గొన్నారు.

ముగిసిన చిన్న జయంత్యుత్సవాలు

ఆలయ ప్రాంగణంలో దీక్షాపరులు

మల్యాల, ఏప్రిల్ 24: జై శ్రీరాం.. జై హనుమాన్ నామస్మరణంతో కొండగట్టు ఆలయం దీక్షాపరుల నినాదాలతో మార్మోగింది. బుధవారం రాత్రే దీక్షాపరులతో కొండ నిండిపోగా, సూర్యోదయానికల్లా స్వామి సన్నిధిలో దీక్షలను విరిమించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొని తిరుగు పయనమయ్యారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి పుణ్యక్షేత్రంలో హనుమాన్ చిన్న జయంత్యుత్సవాలు సోమవారం ప్రారంభం కాగా బుధవారంతో ముగిశాయి. మూడు రోజులుగా ఆంజనేయ స్వామి దీక్షాపరులు కొండగట్టుకు అధిక సంఖ్యలో తరలివచ్చి దీక్షలను విరమించుకోగా లక్షకుపైగా దీక్షాపరులు గుట్టకు తరలివచ్చినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. వివిధ ప్రాంతాల నుండి కాలినడక, వివిధ మార్గాల ద్వారా అంజనేయ స్వామి దీక్షాపరులు స్వామివారిని దర్శించుకున్నారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, మల్యాల సీఐ నీలం రవి, ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి, మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. కాగా, కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతోపాటు వివిధ సిబ్బందికి ఈవో చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు హక్కు మనందరి బాధ్యత

ఓటు హక్కు అవగాహన ర్యాలీలో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్స్, మహిళలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 24 : ఓటు వేయడం మనందరి బాధ్యత అని, అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ సహకారంతో ట్రాన్స్‌జెండర్లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ట్రాన్స్‌జెండర్ నిహారిక మాట్లాడుతూ, మే 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి వాణిశ్రీ, స్వీప్ అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కే లక్ష్మీనారాయణ, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, అంగన్‌వాడీలు, బీఎల్వోలు, ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

కేంద్రం 'ఉపాధి'ని నిర్వీర్యం చేస్తోంది

- నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

సారంగాపూర్, ఏప్రిల్ 24 : కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నదని, ప్రతి సంవత్సరం ఉపాధిహామీ బడ్జెట్‌ను పెంచాల్సి ఉండగా తగ్గిస్తూ వస్తుందని ఎమ్మెల్సీ, నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో